


# నవభూమి వరంగల్

అనుబంధం

22 సెప్టెంబర్,2024 ఆదివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్

## బాపూజీది కీలకపాత్ర



2

## పిల్లలకు సరైన పోషక పదార్థాలు ఇవ్వాలి

3

## ఆరోగ్యమిత్రల వేతనాలు పెరిగాయ్!

**జనగామ –నవభూమి:** డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా గుర్తింపు జనగామ కలెక్టరేట్ ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేస్తున్న ఆరోగ్యమిత్రలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఆరోగ్యమిత్రలు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు..ఉన్నత విద్యావంతులుగా ఉండీ.. కంప్యూటర్ పరిజ్ఞానంతో ఆయా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌లో పదిహేనేళ్లుగా ఆరోగ్యమిత్రలుగా పనిచేస్తున్నా కూడా నాలుగో తరగతి స్థాయి ఉద్యోగికి ఇచ్చిన వేతనం కూడా రాకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టమైపోయింది. ఎంతో కాలంగా తమ వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని ఆరోగ్యశ్రీ ట్రస్ట్, రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో సంఘం రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు జిల్లాలో కూడా మూడు రోజులుగా సమ్మె బాట పట్టారు. దీంతో జిల్లాలోని ఆరోగ్యశ్రీ అమలవుతున్న ఆరు ప్రభుత్వ ఆసుపత్రులు, నాలుగు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు ఆకస్మికంగా నిలిచిపోయి పేద, మధ్యతరగతి వర్గాల్లోని రేషన్‌కార్డు కలిగి ఉండి ఆరోగ్యశ్రీ సేవలు అందుకోవాల్సిన రోగులు సేవలకు దూరమయ్యారు. రాష్ట్ర వ్యాప్త నిరసనలకు దిగొచ్చిన ప్రభుత్వం శుక్రవారం హైదరాబాద్‌లో ఆరోగ్యమిత్రల సంఘం నాయకులతో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. దీంతో వారు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం నుంచి వీరు యథావిధిగా విధులకు హాజరు కానున్నారు. గతంలో రూ.15,600 వేతనం ఉండగా తాజాగా రూ.19,500 చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది. వారిని ఇక నుంచి డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా గుర్తిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.పదిహేనేళ్ల సేవలకు లభించిన గుర్తింపు..జిల్లా పరిధిలోని జిల్లా ఆసుపత్రి, ఎంసీహెచ్ ఆసుపత్రిలో పాటు నాలుగు సీహెచ్‌సీలు, మరో నాలుగు ప్రైవేటు ఆసుపత్రుల్లో 10 మంది ఆరోగ్యమిత్రలు సేవలందిస్తున్నారు. మూడు రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టిన వారి గోడును ప్రభుత్వం పట్టించుకుని ఎట్టకేలకు పరిష్కరించడంతో వారిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇక నుంచి వారంతా డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా ఉద్యోగ సేవలందించనుండటం, పెరిగిన వేతనాలు తీసుకోనుండటంతో వారి కుటుంబాలు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.



లబ్ధిదారుల ఇంటి వద్దకే సీఎం రిలీఫ్ ఫండ్,

# కళ్యాణ లక్ష్మి చెక్కులు

- మంజూరు చేయించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- సీఎం రిలీఫ్ ఫండ్,కళ్యాణ లక్ష్మి చెక్కులను









**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** మంథని నియోజక వర్గం లోని కాటారం మండలానికి 25 కళ్యాణ లక్ష్మి చెక్కులు, మలహల్ రావు మండలానికి 20 కల్యాణ లక్ష్మి చెక్కులు, మహాదేవపూర్ మండలానికి 21 కళ్యాణ లక్ష్మి  చెక్కులను,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించి శనివారం రోజున లబ్ధిదారుల చేతులకి అంద జేయడం జరిగింది.మల్హార్ రావు,కాటారం, మహాదేవపూర్ మండలాలకు చెందిన చెక్కులను వారి గ్రామం వద్దకే వచ్చి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం రోజు మలహర్ రావు మండలం మల్లారం, తాడిచెర్ల,ఇప్పలపల్లి, కుంభంపల్లి,చిన్నతుండ్ల,పెద్ద తుండ్ల, కొండంపేట, వల్లెం కుంట,రుద్రారం,కాటారం మండలం బయ్యారం, మేడిపల్లి,కాటారం,గారేపల్లి, చిధినపల్లి,ఆదివారంపేట,ప్రతాపగిరి,ధన్వాడ, సుందరాజిపేట,దేవరాంపల్లి, రేగులగూడెం, దామెరకుంట,విలాసాగర్,మాహాదేవ్ పూర్ మండలం మాహాదేవపూర్, రాపల్లికోట,సూరారం, బొమ్మపూర్,అన్నారం, పలుగుల,కాలేశ్వరం సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు శనివారం అందజేశారు.మంథని నియోజక వర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించారు.ఇట్టి చెక్కులను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్ వారి వారి గ్రామాలకు వెళ్లి వారి ఇంటి వద్దనే చెక్కులు అందచేశారు.

## ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు





**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని చదినపల్లి గ్రామ పంచాయతీ పరిది లోని దంతలపల్లిలో శనివారం రోజున ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వాలు నమోదు చేశారు. గ్రామంలో మహిళలు చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ, చింతకాని మాజీ ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి,డిఏంసిసి జనరల్ సెక్రటరీ ఏలుబాక సుజాత, మహిళా కార్యకర్తలు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో రోడ్డుప్రమాదం..వ్యక్తిమృతి

**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని పోతులవాయి – సుబ్బయ్యపల్లె గ్రామాల మధ్యలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇబ్రహీంపల్లె గ్రామానికి చెందిన గువ్వల రవి (35) అనే వ్యక్తి మృతి చెందాడు.కాటారం మండల కేంద్రం లోని చింతకాని క్రాస్ వద్ద హమాలి పని ముగించుకుని ఇబ్రహింపల్లె తన ఇంటికి బైక్ పై తిరిగి వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లి పోవడంతో రవి రహదారి పై గాయాల తో క్రింద పడి పోయాడు.స్థానికులు గమనించి ఆసుపత్రి కి తీసుక పోయే లోపే మరణించినట్లు స్థానికులు తెలిపారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సివుంది.మృతునికి భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.కూలి పని చేసుకుని జీవనం కొనసాగించే రవి మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



### స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్

# బాపూజీది కీలకపాత్ర

- మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి
- నివాళులు అర్పించిన మండల పద్మశాలి సంఘం సభ్యులు





**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి చౌరస్తాలో కాటారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోమల సమ్మయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ముద్దుబిడ్డ పద్మశాలి కులబాంధవుడు అయినటువంటి ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర అని అన్నారు. 1969లో మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు అని కొనియాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఆయన సేవలను స్మరించుకున్నారు. నిజాం వ్యతిరేక పోరులో ఓ వైపు పాల్గొంటూనే, మరోవైపు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వందేమాతరం,క్విట్ ఇండియా ఉద్యమాల్లోనూ బాపూజీ భాగస్వామి అయ్యారని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్‌గా,మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయటంతో పాటు బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బాపూజీ తపించారని పేర్కొన్నారు.తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం తన జీవితకాలం పోరాడిన తొలితరం నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన తెలంగాణకు నిత్య స్ఫూర్తి అని పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోమల సమ్మయ్య పేర్కొన్నారు.తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీ స్ఫూర్తి,తాను సాగించిన చివరిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉన్నదని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని వారి కృషిని స్మరించుకున్నారు.ఈ కార్య క్రమంలో కాటారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దోమల సమ్మయ్య,పద్మశాలి సంఘం నాయకులు మాచర్ల రాజేందర్,పులి అశోక్, కుసుమ సమ్మయ్య,కొండా వెంకటేశ్వర్లు,దాసరి గట్టయ్య, పల్నాటి బలరాం, మాచర్ల రాజయ్య,వలస వెంకటేశ్వర్లు,దోమల రాజశేఖర్,ఏలుగం రవీందర్,అమృత సంతోష్, దానం మొగిలి,పినగాని రమేష్,పద్మశాలి సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు అప్రెంటిస్‌షిప్ అవకాశం!




**భూపాలపల్లి :-నవభూమి:** సింగరేణిలో ఏడాది పాటు అప్రెంటిస్‌షిప్ చేసేందుకు తాజాగా నోటిఫికేషన్ విడుదలైంది..ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. దరఖాస్తులకు చివరి గడువు ఈ నెల 23వ తేదీ వరకు ఉంది.. ప్రస్తుత సంవత్సరం మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో 1825 మందికి అప్రెంటిస్‌షిప్ చేసేందుకు అవకాశం కల్పించనున్నారు. దరఖాస్తులకు సంబంధించిన హార్డు కాపీలను ఈనెల 24వ తేదీలోగా స్థానిక ఏరియా వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్లలో అందించాల్సి ఉంటుంది. వీటికి పదో తరగతి లేదా తత్సమాన, ఐటీఐ మెమోలు, కుల ధ్రువీకరణ, ఆధార్ కార్డు జీరాక్స్ పత్రాలు, రెండు పాస్ పోర్టు సైజ్ ఫొటోలు జతపర్చాలి.దరఖాస్తు ఇలా : 'డబ్ల్యూడబ్ల్యూ.అప్రెంటిస్‌షిప్ఇండియా.ఓఆర్‌జీ' అనే వెబ్‌సైట్ ద్వారా ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, మెషినిస్టు, మెకానిక్ మోటారు వెహికిల్, డ్రాఫ్ట్స్‌మెన్, డీజిల్ మెకానిక్, వెల్డర్ ట్రేడ్లు ఉత్తీర్ణులై ఉండాలి. 18 ఏళ్ల నుంచి 28 ఏళ్లలోపు వయసు గలవారు అర్హులు.. రెండేళ్ల వ్యవధిలో ఐటీఐ పూర్తిచేసిన ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, మెషినిష్టు, మెకానిక్ మోటారు వెహికిల్, డ్రాఫ్ట్స్‌మెన్‌లకు నెలకు రూ.8,050 ఉపకార వేతనం చెల్లిస్తారు. ఏడాది వ్యవధి ఐటీఐ పూర్తిచేసిన డీజిల్ మెకానిక్, వెల్డర్‌లకు నెలకు రూ.7,700 వరకు ఉపకార వేతనం అందిస్తారు.కార్మికులకు మొదటి ప్రాధాన్యం : సింగరేణిలో కొత్తగా ఉద్యోగంలో చేరిన కార్మికులు దరఖాస్తు చేసుకొంటే వారికి అప్రెంటిస్‌షిప్‌లో తొలి ప్రాధాన్యం కల్పిస్తారు. జనరల్ మజ్దూర్లుగా పనిచేస్తున్న వారైతే వయసుతో సంబంధం లేకుండా, ఐటీఐ ఉత్తీర్ణత లేకున్నా అవకాశం ఉంది. ఇదే కేడర్‌లో ఎందరికి ఐటీఐ ఉంటే వారందరికీ అప్రెంటిసిషిప్ చేసే అవకాశాన్ని ఇవ్వనున్నారు. వీరంతా ముమ్ముందు సంస్థకు ఉపయోగపడతారన్న నమ్మకంతో యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత సింగరేణి ఉద్యోగుల వారసులు, గనుల ప్రభావిత ప్రాంతాలవారు, నిర్వాసితుల కుటుంబాల వారసులకు కొన్ని సీట్లను కేటాయించనున్నారు. కార్మికులు, వారి పిల్లలు, సమీప ప్రాంతవాసులు, నిర్వాసితులు కాకుండా కనీసం 30 శాతం సీట్లు బయటి వ్యక్తులకు దక్కేలా నిబంధనలు రూపొందించారు.95 శాతం స్థానికులకు : ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల వారిని స్థానికులుగా గుర్తిస్తారు.

## పారిశుద్ధ్య వాహనాల వాడకంపై మల్లగుల్లాలు



**జనగామ, -నవభూమి:** సేవకు సిద్ధంగా ఆటోలు, నూతన ట్రాక్టర్ ఇంజినీరింగు విభాగం ఆధ్వర్యంలో వాహనాల ఖరీదు జరిగింది.. పాలకవర్గం సూచనతో కొత్త ట్రాక్టర్ ట్రాలీ ప్రస్తుత టైర్లను మార్చి, కొత్తవి అమర్చేందుకు చర్యలు చేపట్టాము..రిజిస్ట్రేషన్, బీమా ప్రక్రియ గురించి పాలకవర్గం, కమిషనర్ ఆదేశాలను అనుసరిస్తామని మున్సిపల్ ఇంజినీర్ మహిపాల్ వివరించారు.జనగామ పురపాలిక పారిశుద్ధ్య వాహనాలు ఒక్కోటి మూలకు చేరుతుండటంతో అదనంగా కొత్త వాహనాలు ఖరీదు చేశారు. స్వచ్ఛభారత్ నిర్వహణ కోసం విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు రూ.68.50 లక్షలతో ఐదు వాహనాల ఖరీదుకు గత మార్చి నెలలో కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఆన్లైన్ టెండర్ల విధానంలో వాహనాలను కొనుగోలు చేశారు. అవి చాలడం లేదని తెప్పించిన పుర బాధ్యులు వాటిని వినియోగించే విషయంలో తాత్సారం చేస్తున్నారు.ప్రతిపాదన ఇలా..రూ.30 లక్షలతో ట్రాక్టర్‌తో కూడిన ఊడ్పు యంత్రం, రూ.11.50 లక్షలతో ట్రాలీ సహా ట్రాక్టర్, రూ.27.00 లక్షలతో మూడు స్వచ్ఛ భారత్ ఆటోలను కొనుగోలు చేయాలని ప్రతిపాదించారు. నాలుగు మాసాలు గడిచినా గుత్తేదారు ఊడ్పు యంత్రంతో కూడిన ట్రాక్టర్‌ను ఇంకా సరఫరా చేయలేదు. ట్రాక్టర్ వచ్చి పక్షం దాటింది. వారం రోజుల క్రితం మూడు ఆటోలు వచ్చాయి. ప్రారంభ సూచకంగా పూజలు చేసి పక్కన పెట్టేశారు.ప్రస్తుతం మున్సిపల్ పారిశుద్ధ్య విభాగంలో కొత్తగా చేరిన వాహనాలు కాకుండా, ఏడు ఆటోలు, ఏడు ట్రాక్టర్లు, రెండు ట్యాంకర్లు, ఒక డంపర్ ప్లేసర్, జేసీబీ, వైకుంఠరథం మొత్తం 18 వాహనాల కోసం 22 మంది చోదకులు(డ్రైవర్లు) ఉన్నారు. వీరిలో ఇద్దరిని అనధికారిక సేవలకు వినియోగించుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఔట్‌సోర్సింగ్ లేదా ఏ ఇతర ప్రాతిపదికనా, కార్మికులు, ఉద్యోగులను నియమించవద్దని పురపాలక శాఖ ప్రత్యేక జీవో ద్వారా ఆంక్షలు విధించింది. ఇదిలా ఉండగా ఉన్నవారి సేవలను క్రమబద్ధంగా వాడుకోవడానికి బదులుగా, కొత్తగా మరికొందరిని తీసుకునేందుకు పైరవీలు జరుగుతున్నాయని సమాచారం. ఈ కారణంగానూ వాహనాలు కదలడం లేదంటున్నారు. గత ఐదేళ్లలో సుమారు రూ.1.50 కోట్ల విలువైన వాహనాలను ఖరీదు చేశారు. రిజిస్ట్రేషన్ బీమా చేయించలేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పరిహారం అందడం లేదు. కొత్త వాహనాలకూ తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్లు లేకపోవడంతో నడిపించేది లేదని కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. కారణాలేవైనా రూ.లక్షలు ఖర్చు చేసి తెప్పించిన వాహనాలను పౌరసేవకు వినియోగించకుండా పక్కన పెట్టడం విమర్శనీయమవుతోంది.ట్రాక్టర్ నాణ్యతపై అనుమానాలు..గతంలో ఖరీదు చేసిన ట్రాక్టర్ల నాణ్యతతో పోలిస్తే ప్రస్తుత ట్రాక్టర్ నాసిరకంగా ఉందని మున్సిపల్ కౌన్సిలర్లు, కార్మిక నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలో టైర్ల కంటే ప్రస్తుతం చిన్నవిగా ఉన్నాయంటున్నారు. ఇక ట్రాలీ పరిమాణం కూడా తక్కువగా ఉంది. ధర విషయంలో కొసరడంతో నాణ్యత తగ్గిందనే అభిప్రాయాలున్నాయి.

## దండుకోవడానికే.. ఉద్యోగాల దండోరా!

**వరంగల్-నవభూమి:** 'గ్రేటర్'లో ఉన్నోళ్లు పనిచేయరు.. కొత్త నియామకాలకు యోచన ఇదీ పరిస్థితి..వివిధ విభాగాల్లో 3,879 మంది ఒప్పంద, తాత్కాలిక కార్మికులు పనిచేస్తున్నారు.రోజూ 400- 500 మంది వరకు విధులకు డుమ్మా కొడుతున్నారు. 200- 250 మంది వైట్‌కాలర్ ఉద్యోగులు అసలు పని చేయకుండానే జీతం తీసుకుంటున్నారు. అయినా సరే కొత్తగా 452 మంది సిబ్బందిని తీసుకోవాలని పాలకవర్గం యోచిస్తోంది. ఇప్పటికే ఒప్పంద ఉద్యోగ, కార్మికులు పనిచేయకుండానే నెల నెలా జీతాలు పొందుతున్నారు.గ్రేటర్ వరంగల్ పాలకవర్గం సభ్యులు పార్టీలకతీతంగా ఒక్కటవుతున్నారు.. అభివృద్ధి పనులు చేయడానికి కాదు.. ముడుపులు తీసుకొని ఒప్పంద ఉద్యోగాలను పంచుకోవడానికి.. రాష్ట్రంలో హైదరాబాద్ జీహెచ్ఎంసీ తర్వాత వరంగల్ జీడబ్ల్యూఎంసీలో ఒప్పంద, తాత్కాలిక కార్మికులు ఎక్కువ మంది పనిచేస్తున్నారు. నగర జనాభా, విస్తీర్ణం ప్రకారం చూస్తే ఇప్పటికే లెక్కకు మించి ఉన్నారని పలుమార్లు రాష్ట్ర పురపాలక శాఖాధికారులు తప్పు పట్టారు. నెల నెలా జీతాలకు డబ్బు సర్దుబాటు చేయడం అధికారులకు తలనొప్పిగా మారింది. ఈ పరిస్థితుల్లోనూ కొత్తగా నియామకాలకు పాలకవర్గం సభ్యులు పచ్చజెండా ఊపడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి..

## పిల్లలకు సరైన పోషక పదార్థాలు ఇవ్వాలి

- పిల్లల వయసుకు తగ్గట్టుగా బరువు ఉండాలి
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- జాదురావుపేటలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం
- నస్తూరుపల్లిలో అంగన్వాడీ కేంద్రం సందర్శన





**కాటారం,సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సబ్ సెంటర్ లో శనివారం రోజున డ్రై డే కార్య క్రమాలు నిర్వహించారు.నష్టూరుపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,వారికి సరైన పోషక పదార్థాలు అందజేయాలని తెలిపారు.పిల్లలకు సరైన పోషక పదార్థాలు ఇవ్వనట్లైతే పిల్లలు ఎదగడం జరుగదు అని తెలియజేసారు.పిల్లల వయసుకు తగ్గట్టుగా బరువు ఉండాలని అవగాహన కల్పించారు. జాదురావుపేట గ్రామంలో శనివారం రోజున డ్రై డే కార్యక్రమం నిర్వహించి, ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్,కలరా, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలు,బాలంతలకు పరీక్షలు



నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ప్రజలు జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గాని సంప్రదించాలని, అశ్రద్ధ చేయకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం ఏంఎల్‌ఏచ్ పి డాక్టర్ తిరుపతి రెడ్డి, ఏఎన్ఎం కె.శ్యామల,సుజాత,స్వరూప,ఆశ,ఆశా వర్కర్ వెంకటమ్మ,అంగన్వాడి టీచర్ లు తదితరులు పాల్గొన్నారు..

## సొరంగ మార్గం ఆలోచన భేష్

**కాజీపేట, -నవభూమి:** కాజీపేట సమీపంలోని ఉనికిచెర్ల రైల్వే గేటు వద్ద నిర్మించిన సొరంగ మార్గం నిర్మించి, రైళ్ల ఆలస్యం తగ్గించాలనే ఆలోచన భేష్ అని, ఇలాంటి మార్గాలను అవసరం ఉన్న చోట నిర్మించాలని రైల్వే చీఫ్ సెఫ్టీ అధికారిణి మాధవి అన్నారు.గత మూడు సంవత్సరాలుగా శ్రమించి హసన్‌పర్తి రోడ్- వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య నిర్మించిన నాలుగు లైన్ల రైలు పట్టాలను సీఆర్ఎస్ బృందంతో కలిసి రెండ్రోజులుగా పరిశీలిస్తున్నారు. శుక్రవారం ఉనికిచర్ల సొరంగ మార్గం వద్ద కొబ్బరి కాయ కొట్టి లోపలికి వెళ్లి పనులను పరిశీలించారు. దీనిపై దిల్లీలో నిపుణుల బృందంతో చర్చించి ఫిట్‌నెస్ ధ్రువీకరణ ఇస్తామని రైల్వే అధికారులకు వివరించారు. నిర్మాణ విభాగం సీఈఈ రెడ్డి, సీఈ బి.మోతిలాల్, ఏడీఆర్ఎం రాజీవ్‌కుమార్, డిప్యూటి సీఈ బీకే సజ్జా, డీఈఎన్ బడియా పాల్గొన్నారు.వరంగల్ స్టేషన్లో ఈ రైళ్లు ఆగవు హసన్‌పర్తి రోడ్- వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న నాలుగోలైను ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా వరంగల్ రైల్వే స్టేషన్లో ప్రతి రోజు ఆగే కొన్ని రైళ్లు ఈ నెల 25 నుంచి 28 వరకు ఆగవని దక్షిణమధ్య రైల్వే అధికారులు తెలిపారు. విశాఖ- సికింద్రాబాద్ గరీబ్ రథ్ (12739/40), శాలీమార్ (12773), లింగంపల్లి-కాకినాడ టౌన్ గౌతమి (12776/75), టాటా-యశ్వంతాపూర్(18111), సికింద్రాబాదు-విశాఖ వందేభారత్ (20707/08, 20834/33)లు కాజీపేట రైల్వే స్టేషన్లో ఆగుతాయి. ఎప్పటిలాగే వరంగల్ మీదుగా సికింద్రాబాదు మార్గంలో నడిచే మిగతా రైళ్లన్నీ కూడా వరంగల్‌లో ఆగకుండా కాజీపేటలో మాత్రమే ఆగుతాయని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. యశ్వంతాపూర్- నిజాముద్దీన్ (12649/50) ఎక్స్‌ప్రెస్‌ను కాచీగూడ, నిజామాబాదు, ముద్కెడ్, పంపాల్ కుటీ, నాగపూర్ మీదుగా దారి మళ్లించారు. దీనికి బల్లార్షా స్టాపేజీని ఎత్తివేశారు. మరిన్ని వివరాలకు దక్షిణ మధ్య రైల్వే ఎక్స్‌ఖాతాను పరిశీలించాలని సూచించారు.

